# గోపన్‌పల్లిలో ఇస్కాన్ సైబరాబాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**ముఖ్య అతిథిగా పాల్గొన్న పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లిలో ఇస్కాన్ సైబరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని అన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చడం ఎంతో గొప్ప సేవ అని పేర్కొన్నారు. ఇస్కాన్ సైబరాబాద్ సంస్థ సమాజ హితానికి చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆసుపత్రులకు వచ్చే పేద రోగులు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు, నిరుపేదలకు నిత్యం ఉచిత అన్నదానం అందించడం గొప్ప దాతృత్వం అని తెలిపారు. అలాగే యువతకు మంచి భవిష్యత్తు కల్పించాలనే ఉద్దేశంతో డ్రగ్స్ రహిత సమాజం కోసం ఇస్కాన్ సంస్థ కృషి చేస్తోందని చెప్పారు. డ్రగ్స్ బారిన పడిన వారికి కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, వారిని సరైన మార్గంలో నడిపించే ప్రయత్నం చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబో యిన రాజు యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, నాయినేని చంద్రకాంత్ రావు, అనిల్, ప్రభాకర్ రెడ్డి, ఇస్కాన్ ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కమ్మ సంఘం

**చలివేంద్రన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**చలివేంద్రాల ఏర్పాటుతో బాటసారుల దాహార్తిని తీరుస్తున్న కమ్మ సేవా సమితి**





నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 19

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఆదివారం కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా పెరుగుతున్న ఎండలను పరిగణనలోకి తీసుకుని, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. ?ఈ కార్యక్రమంలో, టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, చల్ల సుధీర్ రెడ్డి మాజీ హైదర్ నగర్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాసరావు మరియు కమ్మ సేవా సమితి సభ్యులు, ప్రగతి నగర్ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు

# పది రోజులుగా పనిచేయని సిగ్నల్స్

19 ఏప్రిల్ తెలుగు జ్యోతి దినపత్రిక అమీన్‌పూర్ ప్రతినిధి



అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అత్యంత రద్దీగా ఉండే గ్రీన్ మెడోస్ చౌరస్తాలో ట్రాఫిక్ కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. గత పది రోజులుగా ఇక్కడ ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయకపోవడంతో వాహనదారులు, స్థానిక కాలనీ వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి వచ్చే ఈ ప్రధాన జంక్షన్‌లో సిగ్నల్స్ నిలిచిపోవడంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కరువై, నిత్యం గందరగోళం నెలకొంటోంది. స్తంభించిన రాకపోకలు. ప్రతిరోజూ వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే ఈ చౌరస్తాలో సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో నాలుగు వైపుల నుండి వాహనాలు ఒక్కసారిగా వస్తుండటంతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోంది. ముఖ్యంగా కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు సమయానికి గమ్యస్థానాలకు చేర ఃకోలేక నరకయాతన అనుభవి స్తున్నారు. అదుపు చేసే వారు లేకపోవడంతో చిన్నపాటి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహంపది రోజులుగా సమస్య వేధిస్తున్నా ట్రాఫిక్ ఉన్నతాధికారులు కనీసం పట్టించుకోకపోవడంపై స్థానిక కాలనీ వాసులు, ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్యను క్లియర్ చేయడంలో అధికారులు విఫలమయ్యారని, కేవలం జరిమానాలపై ఉన్న శ్రద్ధ మౌలిక వసతుల కల్పనపై లేదని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. తక్షణ మే స్పందించాలి. సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం ఉన్నతా . కారులు వెంటనే స్పందించి, గ్రీన్ మెడోస్ చౌరస్తాలో మొరాయించిన ట్రాఫిక్ సిగ్నల్స్‌కు మర మ్మతులు చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు కనీసం ట్రాఫిక్ పోలీసులను నియమించి వాహనాల రాకపోకలను క్రమబ ద్ధీకరించాలని కోరుతున్నారు. లేని పక్షంలో కాలనీ వాసులందరం కలిసి పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని వారు హెచ్చరిస్తున్నారు.

# బాధిత కుటుంబాలకు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి భరోసా

**బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన జ.గోవర్ధన్ రెడ్డి**




19 ఏప్రిల్ ఆదివారం తెలుగు జ్యోతి పత్రిక సంగారెడ్డి .

గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి నాగమణి, ఆలకుంట ఎల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబాలను ఆదివారం బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయా కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసి ధైర్యం చెప్పారు. పథకాలలో బాధ్యత కుటుంబాలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చాకలి ప్రకాష్, శ్రీనివాస్, దయానంద్, తలారి దయానంద్, రవి, లక్ష్మణ్, రాజు, గోవర్ధన్ గౌడ్, తదితరులు పాల్గొని కుటుంబాలకు తమ సానుభూతిని తెలియజేశారు

## ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు




19 ఏప్రిల్ తెలుగు జ్యోతి దినపత్రిక అమీన్‌పూర్ ప్రతినిధి

నిరుపేదల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినం దనీయమని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాం దురంగారెడ్డి అన్నారు ఆదివారం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని లాలాబాయి కాలనీ శ్రీ శ్రీ శ్రీ ముద్దల ఈశ్వం ాలయం ఆలయంలో శ్రీ ఆనంద చైల్డ్ అండ్ న్యూరో హాస్పిటల్ డాక్టర్ ఆనంద్ కరణం మరియు డాక్టర్ సుష్మ బి,సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారం భించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, లాలాబాయి కాలనీ ప్రెసిడెంట్ అనిల్ అగర్వాల్ హాస్పిటల్ సిబ్బంది ట్రస్ట్ ప్రతినిధులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## 1982 వ సంవత్సరానికి చెందిన ఎస్ఎస్ సి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్




19 ఏప్రిల్ తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి ప్రతినిధి.

సదాశివపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1982 సంవత్సరానికి చెందిన ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం 19. 04. 2026 నాడు 44 సంవత్సరాల తర్వాత ఆత్మీయంగా కలు సుకున్నారు ఈ సమావేశం ఎంతో సంతోషకర వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. గురు వులు పాఠశాల రోజులు, స్నేహి ాతులతోగడిపి న సమయాలను స్మరించుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ స్నేహానికన్న మిన్న లోకాన లేదు అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఇలాంటి సమ్మేళనాల ద్వారా పాత స్నేహితులు అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో ఆనందకరమని అన్నారు. తమతోపాటు చదివిన విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి తిరిగి ఒక చోట కలుసుకోవడం స్నేహానికి ఉన్న విలువను తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గురువులను శాలువాలు పూలదండలతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు పొందినారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి కృషిచేసిన మిత్రులు, చింత గోపాల్ రమేష్ అమ్రాది మల్లికార్జున్, శ్రీనివాస్, కరుణాకర్, లింగం, కృష్ణ ,పద్మలత, గీత తదితరులు పాల్గొన్నారు

## చిట్కుల్ గ్రామ వడ్డెర కాలానికి చెందిన నాగరాజు పై హత్యా ప్రయత్న

19 ఏప్రిల్ తెలుగు జ్యోతి దినపత్రిక పటాన్ చెరు ప్రతినిధి



చిట్కుల్ గ్రామ వడ్డెర కాలానికి చెందిన నాగరాజు పై హత్యా ప్రయత్నం. శుక్రవారం రాత్రి సమయంలో నడిరోడ్డుపై ఘటన. టిప్పరు పని చేసుకుంటున్న నాగరాజుపై ఆటో లో వచ్చి కత్తితో దాడి చేసిన నిందితుడు. ని ం దితునితోపాటు ఆటోలో వచ్చిన మరో ముగ్గురు. గాయపడిన నాగరాజును వెంటనే చికిత్స నిమిత్తం పటాన్‌చెరు లోని ధ్రువ హాస్పిటల్‌కు తరలించారు ప్రస్తుతం ఆయనకు చికిత్స కొనసాగుతోంది. కేసు నమోదు చేసుకున్న పటాన్చెరువు పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు.

